


భజంత్రీలు మ్రోగుతున్నాయి. వివాహ వేదిక రకరకాల దీపాలతో చమక్ మంటోంది.

"పెళ్ళికూతుర్ని తీసుకురండి" పురోహితుడి కేక.

అమ్మలక్కలు ప్రక్కగదిలోకి వెళ్ళారు. అక్కడ 'శమంత' వసంతాలు ఆరబోసినట్లు పెళ్ళికళతో మెరసిపోతోంది.

శమంత వివాహ మంటపానికి నడిచింది. కాని ఆమెకు ముందడుగు పడలేదు. పెళ్ళి కొడుకుని చూడగానే! హృదయంలో బాధా వీచికలు.

'నడమ్మా' అమ్మలక్కలు తొందర పెడుతున్నారు.

శమంతకి మతిలేదు. ఇలా జరిగిందేమిటి? తనేంచేయాలీ చివరిఘట్టంలో.

తలవంచడమా?

ఎదిరించడమా?

శమంతముందు రెండు ప్రశ్నలున్నాయి. అవి ఆమెజీవితాన్ని రూపొందిస్తాయి.

* * *

రాంబాబు పేరు జూలైనెలలో విన్నది. గ్రామంలో వరదలు వచ్చాయి! పేదజనం కొంపాగోడు పోగొట్టుకుని సత్రవులో చేరుకున్నారు. వరదలకిసాయం ఎడతెరిపిలేని వానలు.

ఆ వూరిలో ధనవంతులు లేకపోలేదు. కాని దానశీలత ఎవరికీలేదు! తాము-తమలాభాలూ - సుఖాలూ?

రాంబాబు పెద్దల్ని కలిసాడు గొడుగు వేసుకుని "ఏమిటిసార్! వెచ్చగా తినిపడుకునే సదుపాయం మనకివుంది. వారికిలేదే! వానల్లో తడిసిపోతూ ఆకలికి మాడిపోవాలా వాళ్లు!"

"ఏం చేయం? వారికర్మఅది."

"వేదాంతం యిప్పుడొద్దుసార్! ఏదైన సాయంచెయ్యండి రూపాయలువద్దు. నూరుకుని త్రాగితే ఆకలితీరదు. బియ్యం. పప్పులు యివ్వండి. ఏదోలా వండిస్తాను!"

రాంబాబు సత్రవులో గాడిపొయ్యి త్రవ్వించి ఆ మనుషుల సాయంతో అన్నం-సాంబారు తయారు చేయించాడు.

ఆ పూటకి ఆకలితీరింది.

రాంబాబు నలుగురి దగ్గరికి తిరిగి వస్తువులు సంపాదించి 'అలగాజెనం' ఆకలి తీర్చడం చూసి-మరికొంత మంది వుత్సాహం తెచ్చుకుని అతడికి సాయపడ్డారు.

మోతుబరుల్లో తామే ఎక్కువగా సాయం చేసామని చెప్పుకోడానికి, 'పోటీ' ఏర్పడింది. బియ్యం, పప్పులు. నూనెలు ధారాళంగా యివ్వసాగేరు.

మొదటిపూట సాంబారేకాని, రెండోపూట కూర, పెరుగు వచ్చాయి. మర్నాడు పులిహోర వచ్చింది. కొంతమంది వుత్తుత్తి సంఘసేవకులు ఆ దానం సరుకులు అమ్మేసుకుందామని వుబలాట పడ్డారు.

రాంబాబు సాగనివ్వలేదు.

అన్న సంతర్పణ, వానలు, వరదలు వెలిసి పెళ్ళుమని ఎండలు కాసేదాకా కొనసాగింది.

"వెయ్యేళ్ళు జీవించుతండ్రీ" పేదలు ఆశీర్వదించారు.

ఎక్కడ చూసినా రాంబాబుపేరే. తీరికగా ఓ మంత్రిగారు పర్యటనకివచ్చి తమ పార్టీ బాధితులకోసం ఎలాంటి ప్రణాళికలు రచియి

రాంబాబులో తీయతీయని అనుభూతులు చోటు చేసుకొన్నాయి

మర్నాడు దశకంఠంతో మాట్లాడటానికి వచ్చాడు. ఆయన వూర్లోలేడు.

కొన్ని రోజులు గడిచాయి. అలవాటుగానే శమంత రాంబాబుని కలవ

డానికి ప్రక్కింటికి వెళ్లింది. అక్కడ రామశేషు షేవ్ చేసుకుంటున్నాడు



స్తోందో ప్రవచించి.. చివర్న బాగోదని రాంబా బునికూడ పొగిడారు!

రాంబాబు తానేదో ఘనకార్యం చేసాననుకో లేదు.

ఆపదలో సాయపడాలనే తత్వం అతడిది. ఇది చిన్నప్పటినుంచీ వుంది అతడికి.

రాంబాబు గ్రాడ్యుయేటు. పెర్సనాలిటీగా వుంటాడు. యన్సయిగా సెలక్టయినాడు.

"ఈ రాంబాబెవరే ఎక్కడచూసిన ఆపేరే!"

ఓనాటి వుదయం శమంత లైబ్రరీనుంచి పుస్తకం తెచ్చుకుని తిరిగివస్తూ యూన్సీతో అన్నది.

"ఆ కిళ్ళీకొట్టుదగ్గర ఎర్రటిషర్టు.... మనూరి కొత్తగా వచ్చిన రైల్వేస్టేషన్ మాస్టరుగారి అబ్బాయి!"

శమంత చూసింది. ఆపదలో గ్రామవాసులకి అతడు చేసినసాయం ఆమెకి ఎంతగానో నచ్చింది. పల్కరించి మాట్లాడదామనుకుంది. అలా చేయలేకపోయింది.

కన్నెతనం సిగ్గూ ప్లస్ యిది పల్లెటూరు. ఓ అమ్మాయి అబ్బాయితో మాట్లాడటం విడ్డూరం. కథలు ప్రచారమైపోతాయి.

ఓ రోజున రాంబాబే ఆమె యింటికివచ్చాడు. శమంత వరండాలో రేడియోసిలోన్ వింటోంది. లేచింది అతడ్నిచూసి.

"కురుక్షేత్రం నాటకం హైస్కూల్లో. పాతిక వదిటిక్కెట్లు. మొన్న వానలకి కొంపలు పోయినవారు తిరిగి కట్టుకోడానికి సాయం చేస్తున్నాం. మీకు వినోదంతోబాటు సాయం చేసే అవకాశం ఓ టిక్కెట్టు కోయండి!

"వద్దండీ!"

"అదేమిటండీ మీకు పౌరాణిక నాటకాలు యిష్టముండవా?"

"నచ్చుతాయి."

"మరికనేం?"

"ఓ పుస్తకం నాకూ యివ్వండి అమ్మి పెడతాను. మిమ్మల్ని చూస్తుంటే నాకూ సరదాపుడుతోంది."

"థాంక్స్.. కొండంతమాట అన్నారు, చాలు"

అలా జరిగిన పరిచయం నాటకమయ్యేసరికి స్నేహంగా మారింది. ఒకరంటే మరొకరికి ఆకర్షణకల్గింది. రోజూ ఒకొర్నొకరు చూసుకోవాలనిపించేది.

ఇదంతా ఏమిటి?

ప్రేమ. అవును ప్రేమ.

అది పల్లెటూరు. పారుకల్సుకోడానికి ఎన్నో అవరోధాలున్నాయి. తగిన సలమూలేదు.

చెరువుగట్టుమీద హైస్కూలు గ్రౌండ్ వుంది. చీకటి పడేసరికి అక్కడ ఎవరూ

వుండరు. శమంత నీళ్ళకని వచ్చేది. రాంబాబు అక్కడే వుండేవాడు.

అరగంటలో ఎన్నోమాటలు మాట్లాడేసు కునేవారు. శమంత బిందెలో ఆరోజు చేసిన వలహారం తెచ్చేది.

ఇద్దరూ తినేవారు నవ్వుకుంటూ !

ఇంతలో వేసవి వచ్చింది. పంచాయితీవారు చెరువు ఎండగొట్టారు, బాగుచేతకి.

శమంతకిది దుర్వార్తగా తోచింది.

"భయవడక. మనం రోజులా కలుసుకో వచ్చును. ఇంతకంటె మంచి సదుపాయం" అన్నాడు రాంబాబు.

"ఎక్కడ ?

"మీయింటి ప్రక్కన, యింట్లో"

"అందులో రామశేషు వుంటున్నాడు కదా!"

"ఆయనీమధ్య క్లోజ్ ఫ్రెండయిపోయాడు. మన సమస్య చెప్పాను. 'మాయింట్లో ఎవరూ లేరు కదా.... శుభ్రంగా మాట్లాడుకోండి' అన్నాడు. ఆయన మెడికల్ ఏజెంటు. ఎప్పుడూ యింటిదగ్గర వుండడు ! మనకి బోలెడు ఏకాంతం.

"మనసంగతి ఆయనకెందుకు చెప్పావ్ ?"

"ముందర ఆయనే అడిగాడు, గ్రౌండులో మనల్ని చూశాడట. చూడనీ శమంతా.. మనకి భయం ఏమిటి ?"

"నీకు లేదు, నాకుంది"

"నువ్వు వేరూ! నేను వేరునా?"

"కాదామరి. నువ్వు మగ, నేను ఆడ"

కిలాకిలా నవ్వేసింది.

"యు నాటీ గరల్, రేపు తియ్యటి వార్త చెబుతాను. ప్రక్కింటికి రావాలి. సాయంత్రం నేను రాగానే ఈల వేస్తాను".

శమంత మాట్లాడలేదు.

"రావా?" గడ్డం ఎత్తి అడిగాడు.

"ఆ తియ్యటి వార్త యిప్పుడే చెప్ప కూడదూ!"

"ఇది చేదు సమయం!"

శమంత ఆ రాత్రి భోజనమయ్యాక నవల తీసుకుంది చదవడానికి, దృష్టి దానిమీద లేదు. రాంబాబు గుర్తువచ్చాడు.

'తియ్యటి వార్త....ఏమిటి?' ఊహించింది. అలా అలా ఆలోచిస్తూ నిద్రపోయింది.

తెల్లవారినప్పటినుంచి సాయంత్రంకోసం ఎదురుచూస్తుంది. దృష్టి పెరటిమీదే వుంది.

"ఏమిటే ఇవాళ దొడ్లోనే మకాం వేశావు?" తల్లి అడిగింది కూడా.

నాలుగున్నరకి రాంబాబు ఈల వినపడింది.

సరిగ్గా అప్పుడే ఆమె తండ్రి దశకంఠం పొలాన్నుంచి వచ్చాడు. ఆయనకోసం టీ పెట్టి వుంచింది. ఆలస్యం కాకూడదని.

"కాఫీ పెట్టమ్మా!" అన్నాడు దశకంఠం.

ఆయనోసారి కాఫీ త్రాగుతాడు. ఓసారి టీ త్రాగుతాడు. రిటైరయ్యాక చాదస్తం ఎక్కువయింది.

లోపల విసుక్కుంటూనే కాఫీ పెట్టింది. దశకంఠం కాఫీ త్రాగుతూ పెరటి గుమ్మం లోనే కూర్చున్నాడు. ప్రక్కనుంచే వెళ్ళాలి.

అయిదు నిమిషాలు చూసింది. ఆయన యిప్పట్లో కదిలేలా లేడు. శమంత వీధిలో నుంచి పోయి ప్రక్కింటి తలుపు కొట్టింది.

రాంబాబు తీశాడు. "మై గాడ్ నువ్వా! నీ కోసం పెరటి గుమ్మంలో కాపలా కాస్తున్నాను. 'ఏమిటింత ఆలస్యం?"

"నీకేం? ఎన్నయినా చెప్తావు".

శమంత చీర కొంగులో దాచిన కొబ్బరి లవుజా తీసి అతడికి పెట్టింది. రాంబాబుకి చిరుతిళ్ళు యిష్టం. గబగబా, తినేస్తూ "మరి నీకో?" అన్నాడు.

"నయం. ఇప్పటికయినా నేను గుర్తు వచ్చాను'.

రాంబాబు కొంచెం తీసిపెట్టాడు.

"వద్దులే. నేను ప్రొద్దుటినుంచి తింటూనే వున్నాను".

ఆమె నోట్లో కూరాడు. "తినాల్సిందే. నేను కొత్త హోదాలో ఈ మాట చెబుతున్నాను."

"ఏమిటా హోదా?"

"చెప్పుకో!"

"నిన్నటినుంచి ఊరిస్తున్నావు, పో.... చెప్పక్కర్లేదు" గోముగా కోప్పడింది.

"సారీ! ప్రేమించుకున్నవాళ్లు ఏం చేసుకుంటారు?"

"నాకు తెలియదు".

"పెళ్ళి చేసుకుంటారు".

"అలాగా!"

"మనమూ ఆ పని చేద్దాం".

"పెళ్ళా!" సిగ్గు, భయం ఆవరించాయి.

ఆమె చెయ్యి నిమురుతూ, "మనం ఆ పని చెయ్యకూడదా ? మన స్నేహాన్ని అలా శాశ్వతం చేసుకుందాం" అన్నాడు.

శమంత మాట్లాడలేదు.

"నీకు యిష్టం లేదా?" భయంగా అడిగాడు.

అతడు నాలుగైదుసార్లు రెట్టించాకా "ఇష్టమే" అన్నది నెమ్మదిగా. అతి నెమ్మదిగా.



### మర్యాద


సైన్సు క్లాసు జరుగుతోంది. గరిమనాభి గురించి అరగంటసేపు చెప్పారు మాస్టారు.

"ఏరా శీనూ ! పడవ ఎక్కగానే పడవ వాడు కూర్చోమంటాడు ఎందుకు ?" అడిగారు మాస్టారు.

"మర్యాద కోసమండి" ఠక్కున చెప్పాడు శీను.

—డా. టి. సింగరాజు (కర్నూలు)

ఖాళీ —ఎవిఎమ్





**ఇప్పుడెలా ?**

"మునిసిపాలిటీ వాళ్ళు కుక్కల్ని పట్టుకు పోతున్నారట...." బయటనుంచి పరిగెత్తు కొచ్చి చెప్పాడు అయోమయం.

"అయ్యో! ఖర్మ అందుకే మిమ్మల్ని బయట కెళ్ళద్దని చెప్పాను"! మొత్తుకుంది అనసూయ.

–మెట్టు ప్రవీణ (అనంతపురం)

రాంబాబు ముఖం వికసించింది. "రేపే మీ ఇంటికి వచ్చి మీ నాన్నతో, 'శమంతకి మొగుడ్ని నేనే' అని చెప్పేస్తాను".

"అలా మోటుగా చెప్పక. 'శమంత నా భార్య' అని చెప్పు.... అందంగా!"

"నవలల్లోకి మల్లేనా?"

రాంబాబు చొరవగా ముందుకు జరిగాడు. నడుం పట్టుకుని ఆమెని లాక్కొని ముఖంపై ముద్దుపెట్టుకున్నాడు. అంతటితో కసి ఆగలేదు. ఆమె స్పర్శ విద్యుత్తు రగిలించింది. వక్షంపైకి వంగాడు. శమంత బెదురుగా విడిపించుకుంది.

"ఏమిటి అప్పుడే?"

"మరొక్క ముద్దియ్యి" వేడుకున్నాడు,

"ఏం వీల్లేదు. కొన్నాళ్లు ఆగితే ముద్దులే కాదు...." ఆగింది.

"చెప్పు" కుతూహలంగా అడిగాడు,

"చెప్పను. రాం!"

"ప్లీజ్"

"చూపిస్తాను. ఆగాలిమరి తొలిరాత్రిదాకా!" శమంత రివ్వున పారిపోయింది.

రాంబాబులో తీయతీయని అనుభూతులు చోటు చేసుకున్నాయి. మర్నాడు దశకంఠంతో మాట్లాడటానికి వచ్చాడు. ఆయన వూర్లో లేడు.

కొన్నిరోజులు గడిచాయి. అలవాటుగానే శమంత రాంబాబుని కలవడానికి ప్రక్కింటికి వెళ్ళింది.

రామశేషు షేవ్ చేసుకుంటున్నాడు.

"రాంబాబు కోసమా? ట్రయినింగ్‌కి అర్జంటుగా ఢిల్లీ వెళ్ళిపోయాడు. మీతో చెప్ప మన్నాడు.... ఉత్తరం రాస్తానని".

శమంతకి చేదుగా వినిపించింది. వెళ్ళే ముందు ఏదోలా తనని కలసి పోకూడదూ? ఛీ....ఏం మనిషో!

ఇంతలో వూర్లో పెద్దలు నలుగురు రామశేషు కోసం వచ్చారు. వార్ని చూసి శమంత వెళ్ళిపోయింది. ఒకాయన అడిగేశాడు.

"మేం ప్రేమించుకున్నాంలెండి" రామశేషు గర్వంగా చెప్పాడు.

రామశేషు వున్నవాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. మందలించే దమ్ము వచ్చిన పెద్దలకి లేదు. వాళ్లు ఏదో చందాకి వచ్చారు.

ఓ రోజున దశకంఠం మార్కెట్ నుంచి కూరలతో వస్తూండగా, "నీ ఎరికలో ఏదయినా సంబంధం వుంటే చెప్పవయ్యా! ఈ మాత్రం ఓపిక వుండగానే మా శమంతకి పెళ్ళి చేసెయ్యాలి" అన్నాడు స్నేహితుడితో.

"చేతిలో వెన్నపెట్టుకుని నెయ్యి లేదంటా వేమిటయ్యా?"

"అంటే!"

"నీ అల్లుడు నీ యింటిప్రక్కనే వున్నాడు, మీ అమ్మాయిని వాళ్ళింటిలో చూశాను. ప్రేమించుకున్నారట...."

దశకంఠం కుతకుతలాడిపోయాడు. ఆ స్నేహితుడు బాధ్యతగల మనిషి. గాలి కబుర్లు చెప్పడు. ముఖం చూడటానికి కూడా సిగ్గు వేసింది. తొందరగా ముందుకు నడిచాడు. రోడ్డుమీద రామశేషు కనిపించాడు. పిలిచాడు.

రామాలయం అరుగుమీద కూర్చున్నారు. ఇద్దరూ వెంటనే ఏం మాట్లాడుకో లేదు. నిశ్శబ్దం వారిమధ్య. ఎలా మాట్లాడాలో దశకంఠం ఆలోచించుకుంటున్నాడు. ఎందుకు పిలిచాడాని రామశేషు అనుకుంటున్నాడు.

"నేను విన్నది నిజమేనా బాబూ!"

"ఏం విన్నారు:"

దశకంఠం చెప్పాడు.

"అది అబద్దం కాదు. నేనే చెబుదామను కుంటున్నాను; మీరే పిలిచారు. శమంతని నేను పెళ్ళి చేసుకుంటాను"

దశకంఠానికి ఎందులోను అంటే కులంలో గానీ, స్థాయిలోగాని అభ్యంతరాలు లేవు. కట్నంలో తప్ప.

"మా పరిస్థితి నీకు తెల్సుకదా..... కట్నాలు...."

"నాకేం వద్దు. మీ అమ్మాయే పెద్ద కట్నం".

దశకంఠానికి ఆనందంతో మాట రాలేదు. ఘనమైన సంబంధం. రామశేషు ఒంటికాయ సొంటికొమ్ము. తామే పెద్దదిక్కు.

"అయితే ముహూర్తాలు పెట్టిస్తాను."

"నాకు మద్రాసు ట్రాన్స్‌ఫర్ అయింది. ఇప్పట్లో మళ్ళీ ఖాళీదొరకదు. కుదిరాకా అన్ని రోజులు ఆగితే బాగుండదు. ఇవాళో, రేపట్లో చూడండి. సింపుల్‌గా గుళ్ళో చేసెయ్యండి. డబ్బు కావలిస్తే సర్దుతాను. మరోమాట నలుగురికీ అప్పుడే చెప్పకండి. మా పిల్లని చేసుకోండి అంటూ చాలమంది వేధిస్తున్నారు."

"నువ్వు ఎలాచెప్తే అలాగే చేస్తాను."

రామశేషుకి ఎప్పటినుంచో శమంతిని పెళ్ళి చేసుకోవాలనివుంది. ఒకరిచేత అడిగించాడు ఆమెని "రామశేషుని చేసుకుంటే సుఖపడతావు! అడగండి చేసుకుంటాడేమో!"

"ఆ నల్లబాబునా? చాలుచాల్లే!" రామశేషు నల్లగా వుండటం ఆమెకి నచ్చలేదు!

**జవాబు**

టెలీపతీ వుందా లేదా అన్న చర్చ అనవసరం ఇక్కడ. మీరు చేసింది మాత్రం చిన్న ట్రిక్. బల్లని విభజించుకోండి. (మనసులోని_గీతల్ని మీరూ మీ స్నేహితుడూ గీసుకోవాలి)

| | | | |
|---|---|---|---|
| ACE | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 |
| .9 | 10 | JACK | QUEEN |

మీ స్నేహితుడు బల్లమీద కార్డు ఏ స్థానంలో పెటాడో ఆ స్థానం ఆ ముక్క ఏదో చెబ్తుంది. గోరుతో ఒక వైపు చిన్న గుర్తుపెట్తాడు. అది పైకి వుంటే కళావరు_ కిందయితే, ఇస్పేటు_ కుడిఅయితే ఆటీన్, ఎడమ డైమండు.

వెళ్తూ వెళ్తూ మీవైపు చూసి నవ్వితే, అది రాజు

# భావచిత్రాలు

## నయాగరా




నా మనసు నయాగరా!
అంతెత్తు నుండి పడినాగానీ.
ఆగక....
వెర్రిగా
పరుగుతీస్తుందేగానీ,
ఆగి.
వెనక్కు తిరిగి
ఆలోచించదు!
అందుకే
నా మనసు నయాగరా!

—పి. ప్రకాశరావు

పాప కళ్ళు
అవి కురిపించు పూలజల్లు
యువతి కళ్ళు
అవి యువతరానికి సంకెళ్ళు
అమ్మ కళ్ళు
అవి అనురాగపు వాకిళ్ళు
అవ్వ కళ్ళు

## కళ్ళు



అవి అర్థించు
సానుభూతి కన్నీళ్ళు

—మణి

## సిగ్గు



వేలకు వేలు
కట్నం తీసుకొని
నా మెడకు
"ఉచ్చు" బిగిస్తున్న
మగాడ్ని పెళ్లాడుతున్నందుకూ
నలుగురిలో తలెత్తుకోలేక
తలవంచుకున్నానేగాని
"సిగ్గు"ల మొగ్గనై కాదు

—బి. ప్రభాకర్

నన్ను
నెత్తురుకళ్ళతో చూడలేక
చూస్తూ కృంగిపోయి గుంకి
పోతాడు
సూర్యుడు—
నాకోసం—
వెన్నెల కన్నీరు కారుస్తూ
ఒక్కోచుక్కై రాలిపోతాడు
చంద్రుడు
కాని,



నన్ను ప్రేమతో వాటేసుకొని
మూలుగుల్లో రక్తాన్ని
జుర్రుకుంటాడు విటుడు

—ఇమంది రామారావు ❋

---

దశ కంఠం కోపంనటిస్తూ యిటింకి వచ్చి శమంతని పిలిచాడు "ప్రక్కింటికి ఎందుకు పోతున్నావే?"

- శమంత భయపడింది.

"అంతాచేసి యిప్పుడు ఎందుకు భయం? రాం అంటే నీ కిష్టమేనా? చెప్పు!"

తల వూపింది

రామశేషుని పొడిగా 'రాం' అన్నాడు దశ కంఠం రాంబాబనుకుంది ఆమె!

"అతడితో మాట్లాడేనమ్మా. తొందరలో ముహూర్తాలు పెట్టించమన్నాడు. ఇప్పుడా పని మీదే పోతున్నాను."

"పెళ్ళి చూపులయినా లేకుండా?" అన్నది భార్య.

"పిచ్చిదానా వాళ్ళు రోజూ కల్పుకుంటూనే వున్నారు! నువ్వయిలాతీరుబడిగా కూర్చుంటే కాదు. చాలాపనులు వున్నాయి."

దశకంఠం సిద్ధాంతిని కలిశాడు. తెల్లవారుఝామున ముహూర్తం కుదిరిందన్నాడు.

కోవెలలో పెళ్ళికి ఏర్పాటు జరిగిపోయింది.

'పెళ్ళికొడుకుగా' రామశేషుని చూసి పీటలమీద కెవ్వుమంది శమంత! తండ్రినీ పిలిచి చెప్పింది.

ఆయనకి అర్థం కావడానికే కొంత వ్యవధి పట్టింది. తల్లి కూడా వచ్చింది. ప్రక్కగా సమావేశమయ్యారు.

"ఇప్పుడేం చేద్దామే?"

"రాంబాబునికాని చేసుకోను".

"ఇంత జరిగాక అతడు చేసుకుంటాడా?"

పెళ్ళి ఆపడం దశకంఠానికి, భార్యకి ఇష్టంగా లేదు. మంచి సంబంధం. కావాలంటే చెయ్యగలరా?

శమంత ఏడుస్తోంది.

"జరిగింది మన మంచికి అనుకోవాలి. రామశేషుకేం తక్కువ? సుఖపడతావు. ఈ దశలో పెళ్ళి ఆగితే పరువుపోతుంది,

శమంతకి రాంబాబే కనిస్తున్నాడు. తల్లి దండ్రుల హితవు ఆమెకి నచ్చడంలేదు.

దశకంఠానికి పిచ్చి ఎక్కిపోయింది. "బుద్ధిగా పెళ్ళి చేసుకుంటావా? మమ్మల్ని ఏదయినా త్రాగి చావమంటావా? రెండింటిలో ఏది కావాలో చెప్పు! ఆలస్యం చెయ్యకు!"

ఇటు కన్నవారు! అటు కోరినవాడు,

మధ్యన కన్నె జీవితం. ఎటు దూకినా ఒకరు ఏడుస్తారు. రాంబాబు పరిచయం కాలేదని సరిపెట్టుకోవచ్చు. అది అందరికీ తెలియని సంగతి. తల్లిదండ్రులు లేరనుకోవడానికి వీల్లేదు. సంఘం సాక్ష్యం, వారి కూతురిగా ఓ యింటికి పోవాలి.

రామశేషు ఆనందంగా మాంగల్యం కట్టాడు శమంతకి. ❋